## కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌తో

# కేంద్రానికి కనువిప్పు కలగాలి

- కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై సకల జనులు కేంద్రంపై తిరగబడాలి
- విపక్ష, ప్రజా సంఘాల జిల్లా నేతలు



**కొత్తగూడెం, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం కేంద్రంలోని బిజెపి సర్కార్ అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాపితంగా జరగనున్న కార్మికుల సమ్మె, గ్రామీణ బందును విజయవంతం చేసి కేంద్రానికి కనువిప్పు కలిగించేయాలని విపక్ష పార్టీలు, ప్రజా సంఘాల జిల్లా నేతలు పిలుపునిచ్చారు. సమ్మె, బంద్ ప్రచారంలో భాగంగా మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం “శేషగిరిభవన్”లో జగిరిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు, ప్రజాపంథా జిల్లా కెచ్చల రంగారెడ్డి, సిపిఐ ఎమ్మెల్ న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వర్ రావు, టిజెఎస్ జిల్లా నాయకులూ మల్లెల రామనాధం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానివి కార్పొరేట్ విధానాలని, దేశ సంపదను, కార్మిలు, రైతుల కష్టార్జితాన్ని అదానీ, అంబానీలాంటి కార్పొరేట్ దిగ్గజాలకు కట్టబెడుతూ దేశాన్ని దివాళా తీయిస్తున్నారని విమర్శించారు. రైతాంగానికి ప్రయోజకనకరంగా వున్నా ఎఫ్సీఐ, సీసీఐ, నాఫెడ్ వంటి సంస్థలను ఎత్తివేసే కుట్రలు చేస్తోందని అన్నారు,. అశాస్త్రీయంగా నిర్ణయించిన కనీస మద్దతు ధరలవల్ల




రైతులు ఏటా రూ.4 లక్షల కోట్లు నష్టపోతున్నారని, సరైన పంటల ప్రణాళిక రూపొందించకపోవడం వల్ల రైతులు పెట్టిన పెట్టుబడులు రాక ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి దేశంలో ఏర్పడిందని అన్నారు. అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకు అప్పగించి లక్షలాది మంది ఉద్యోగులను, కార్మికులను రోడ్డు పాలు చేసిందని విమర్శించారు. కార్మిక చట్టాలను పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా మార్చివేస్తోందని అన్నారు. దేశంలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుపుకునే ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో ప్రజలు ఏకమై కేంద్రాన్ని నిలదీసి దేశాన్ని రక్షించుకొవాలని ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 16న జరిగే సమ్మె, బందును విజయవంతం చేయాలని కోరారు. విపక్షాలు, ప్రజాసంఘాల నాయ కులు ఏపూరి బ్రహ్మం, చంద్రగిరి శ్రీనివా సరావు, సలిగంటి శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, కంచర్ల జమలయ్య,జి.నగేష్, కందగట్ల సురేందర్, లిక్కి బాల రాజు, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఫహీమ్, సారంగపాణి, ముద్దా బిక్షం, అమర్లపూడి రాము, జాటోతు కృష్ణ, మోతుకూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

---

## బాల్క సుమన్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు

### టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

బీఆర్ఎస్ నేతలు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హెచ్చరించారు. చెప్పులతో కొట్టినా బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే గులాబీ నేతలు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. ఫ్రస్టేషన్‌లో ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వాన్ని విమర్శించే నేతలను తన్ని తరిమేసే పరిస్థితి తెచ్చుకోవద్దని వార్నింగ్ ఇచ్చారు. 10 సంవత్సరాలు తెలంగాణను పాలించింది ఇలాంటి చిల్లర గాళ్లా అని ప్రశ్నించారు. ఈ చిల్లరగాళ్ల మాటలను ప్రజలు పట్టించుకోవద్దని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అండ్ టీం ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. రెచ్చగొట్టే మాటల ద్వారా తమను అభాసుపాలు చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం బీఆర్ఎస్ అవినీతిని మొత్తం బయటికు తీస్తుందని హెచ్చరించారు. గులాబీ నేతలు విద్వేషం, విషం చిమ్మే పనులు చేస్తున్నారని.. వారిపై తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. కేసీఆర్, కేటీఆర్ బలుపుతోనే బీఆర్ఎస్‌ను ఎన్నికల్లో ఓడించారని, ఇప్పటికైనా కేటీఆర్ అండ్ టీం ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హెచ్చరించారు.

## రైలు ప్రమాదంలో గూడెం వాసి మృతి



**కొత్తగూడెం, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

ఖమ్మం పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో ప్రమాదవశాత్తూ గుర్తు తెలియని రైలు ఢీకొని తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి కొత్తగూడెం వాసి మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం త్రీ ఇంక్లైన్ ప్రాంతానికి చెందిన బట్టు రాజేశ్వరరావు(61)ను ఈ నెల 1వ తేదీన గురువారం ఖమ్మంలో రైల్వే స్టేషన్లో గుర్తు తెలియని రైలు ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రాజేశ్వరరావును హుటాహుటిన హైదరాబాద్‌లోని కామినేని హాస్పిటల్లో చేర్పించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

---

## గైర్హాజరు శాతాన్ని తగ్గించి

# ఉత్పత్తిని పెంచాలి

### పివికె 5ఇంక్లైన్ గనిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం



**కొత్తగూడెం, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని పివికే5 ఇంక్లైన్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగుదారులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్దవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో బాగంగా మన కొత్తగూడెం ఏరియాకు మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ మంగళవారం కొత్తగూడెం ఏరియాలోని పివికే.5ఇంక్లైన్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. మరి ముఖ్యంగా పివికే.5ఇంక్లైన్ నందు అత్యధిక గైర్హాజరు ఉంటుందన్న గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అందుకోవడంలో వెనుకంజలో ఉందని, అందువలన గైర్హాజరు శాతాన్ని తగ్గించి ఉత్పత్తిని పెంచాలని తెలియజేయడం జరిగింది అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో గనిలో ఎటువంటి సీరియస్ యాక్సిడెంట్ లేకుండా ఉత్పత్తి సాధించినందుకు గని ఉద్యోగులందరకి మల్టీ కమిటీ టీం సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఓ టు జిఎం మాట్లాడుతూ మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం, సంస్థను ముందుకు తీసుకు పోదాం అని తెలిపారు. అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం జీవీ కోటిరెడ్డి, ఎజిఎం (ఫైనాన్స్) కే.హనా సుమలత, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, పర్సనల్ మేనేజర్ బి.శివ కేశవ రావు, పివికే.5ఇంక్లైన్ ఏజెంట్ బి.రవీందర్, మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, ఎస్.ఈ (ఐఈడి). కే.ఆర్.నాగభూషణం, గని రక్షణ అధికారి సయ్యద్ షాకీర్ మోనుద్దీన్, సంక్షేమ అధికారి వి.అజయ్, ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

---




## అపోలోలో ‘విక్టరీ బెల్’ ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని అపోలో క్యాన్సర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ‘విక్టరీ బెల్’ ను రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డీ శ్రీధర్ బాబు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ రోగులు అధైర్యపడకూడదన్నారు. ఆత్మవిశ్వాసమే కొండంత బలమని తెలిపారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విక్టరీ బెల్ ను ఆవిష్కరించడం ఒక ముఖ్యమైన ఘట్టం అన్నారు. ఇది ఆసుపత్రిలోని ఆంకాలజీ యూనిట్లలో జరిగిన పోరాటాలకే కాకుండా ప్రతి క్యాన్సర్ రోగి ప్రయాణాన్ని నిర్వచిస్తుందన్నారు. విజయం, పట్టుదల స్ఫూర్తికి ప్రతీక అన్నారు. ప్రతికూల పరిస్థితులపై ప్రబలమైన మానవ స్ఫూర్తికి శక్తివంతమైన నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పీ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ విజయ గంట నుంచి వచ్చే శబ్దం క్యాన్సర్ ను జయించిన వ్యక్తి ముఖ్యమైన విజయాన్ని సూచిస్తుందన్నారు. ఇది వారికి వారి ప్రియమైన వారికి చిరస్మరణీయమైన క్షణాలను అందిస్తుందన్నారు. శ్రావ్యమైన రింగింగ్ సౌండ్ చికిత్సలో ఉన్నవారిలో ఆశను పదిలపరుస్తుందని తెలిపారు. ఇది ప్రపంచ స్థాయి వైద్య సంరక్షణ అందిస్తుందన్నారు. క్యాన్సర్ ప్రయాణంలో ఈ విజయాలను పెద్దది, చిన్నది అనే తేడా లేకుండా జరుపుకునే వాతావరణాన్ని సృష్టించేందుకు అపోలో నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య నిపుణులు, రోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను

# బట్టలూడదీసి కొడతాం..

- తెలంగాణకు "బూతు" నేర్పిన నేత కేసిఆర్
- బాల్క సుమన్ కాదు "బాడకవ్" సుమన్..
- టిపిసిసి ఏ బ్లాక్ ప్రెసిడెంట్, ఎస్సి సెల్ కన్వీనర్ జెబి శౌరి
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల దండ వేసి ఊరేగింపు



**కొత్తగూడెం, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

ప్రజా పాలన పేరుతో రాష్ట్ర ప్రజలకు ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను కనిపిస్తే బట్టలూడదీసి కొడతామని టీపీసీసీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్, ఎస్సి సెల్ కన్వీనర్ జెబి శౌరి హెచ్చరించారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ ఏ బ్లాక్ ప్రెసిడెంట్, ఎస్సి సెల్ కన్వీనర్ జెబి శౌరి, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, కొత్తగూడెం నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ గడ్డం రాజశేఖర్, గరీబ్ పేట ఎంపీటీసీ కసానబోయిన భద్రం ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్‌లు బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల దండ వేసి ఊరేగించి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతు అతను బాల్క సుమన్ కాదు "బాడకవ్" సుమన్ అంటూ తీవ్రంగా గద్దించారు. బాల్క సుమన్ ఏం చేసి ఎమ్మెల్యే, ఎంపీ అయ్యాడో ఎలా అక్రమ ఆస్తులు సంపాదించాడో అందరికి తెలుసన్నారు. తెలంగాణకు బూతు మాటలు, పదాలు నేర్పించిన ఘనత కేసిఆర్‌కె దక్కుతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ఒక్కడే తెచ్చినట్టు దొరల గడికి చెప్పులు మోస్తున్న బాల్క సుమన్ ముందు నిజమైన ఉద్యమకారులు 1200 మంది ప్రాణాలర్పిస్తే కనిపించట్లేదా అని ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు హరీష్ రావు కవిత కేటీఆర్ జోగినిపల్లి సంతోష్ తదితరులను ఉద్యమకారుల హొదాలో అధికారం కట్టబెట్టి తెలంగాణ ప్రజల సొత్తును దోచుకున్న దొంగలు కారా అని ప్రశ్నించారు. పదో తరగతి పరీక్ష పేపర్లు కూడా అమ్ముకున్న దరిద్రులు టిఆర్ఎస్ నాయకులు కాదా అని ఘాటుగా విమర్శించారు. నిరుద్యోగుల పొట్ట కొట్టి పేపర్ లీకేజీ చేసిన ఘనులు కేటీఆర్ కవిత అని అన్నారు. ప్రజలకు మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎవరికి కలవకుండా నిత్యం ఫామ్ హౌస్ లో కాలక్షేపం చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కేసీఆర్ నిజమైన రండ అంటూ తీవ్ర పదజాలంతో దూషించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా కాకుండానే బావ బామ్మర్దులు హరీష్ రావు కేటీఆర్ లు తమ అక్కసు ప్రభుత్వంపై వెల్లబోసుకుంటున్నారని అన్నారు. బావబామ్మర్దులకు సిగ్గు లజ్జ లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంపై నిత్యం తప్పుడు ప్రచారం చేయడమే వీరి పని అయిందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ధర్నా చౌక్ ను ఎత్తివేసిన ఉన్మాది కేసీఆర్ అని అన్నారు. ఇది బాల్క సుమన్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బాల్క సుమన్ తెలంగాణలో బయటికి వస్తే బట్టలు ఊడదీసి కొడతామని తీవ్రంగా హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక తెలంగాణలో ప్రజలకు, ఉద్యోగులకు, కర్షకులకు కార్మికులకు అందరికీ స్వేచ్ఛ లభించిందన్నారు. రండ అనే పదం గతంలో ముఖ్యమంత్రికి కేసిఆర్ వాడారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఉద్దేశించి రాష్ట్రానికి నిధులు తేలేని రండ అని విమర్శించారని, ఆయన మాట్లాడితే పొగడ్త ఇతరులు మాట్లాడితే విమర్శ ఎలా అవుతుందని ప్రశ్నించారు. దొరల గడికి ఊడిగం చేస్తూ వారు పెట్టిన ఎంగిలి కూడు తిని అడ్డంగా బలిసిన బాల్క సుమన్ ఒకసారి తన మొఖం అద్దంలో చూసుకోవాలని ఎద్దేవా చేశారు. బాల్క సుమన్‌ను తెలంగాణలో తరిమికొడతామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణకు ఒకటవ తారీకు ఉద్యోగస్తులకు జీతాలు వస్తున్నాయని అన్నారు. ప్రభుత్వంలో ప్రజాయుద్ధం ఒక గద్దర్ ఆనాటి ప్రగతి భవన్ (దొరల గడి) ముందు మూడు గంటలు పాటు నిరీక్షించిన దొర అపాయింట్మెంట్ మాత్రం ఇవ్వలేదు తెలంగాణ యుద్ధనౌక గద్దర్ గారు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకమైన పాత్ర పోషించిన విషయం తెలంగాణ ప్రజలందరికీ తెలిసిందే అలాంటి యుద్ధ నౌకకి జరిగిన అవమానాన్ని కనపడలేద బాడ్కో సుమన్, దళితుడివి కాదు దళితుడివి గత పది సంవత్సరాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యుల సంకనాకిన బాల్క సుమన్ జర భద్రంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెగడ బిక్షపతి, గాండ్ల సురేష్, ఉస్మాన్ అలీ, లాల్ సింగ్ నాయక్, పీరెల్లి భద్రం, వినయ్, జయ ప్రకాష్, సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.








# రోడ్డు భద్రత సమిష్టి బాధ్యత

- రోడ్డుపై నడిచేటప్పుడూ జాగ్రత్తలు పాటించాలి
- 18 ఏండ్ల లోపు పిల్లలు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు
- మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపైనా చట్టరీత్యా కఠిన శిక్షలు
- సత్తుపల్లి ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య
- నిర్విఘ్నంగా కొనసాగుతున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు
- సత్తుపల్లిలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో అవగాహన సదస్సు
- రోడ్డు ప్రమాదాలకు కారణాలు.. పరిణామాలను చిన్నారులకు వివరించిన ఎంవీఐ వెంకటపుల్లయ్య



**కొత్తగూడెం, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

రోడ్డు భద్రత అందరి సమిష్టి బాధ్యత అని, రోడ్డుపై నడిచేటప్పుడూ మహిళలు, చిన్నారులు, వృద్ధులు తగిన జాగ్రత్తలు పాటించాలని, 18 ఏండ్ల లోపు పిల్లలు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపైనా చట్టరీత్యా కఠిన శిక్షలు ఉంటాయని, రెప్పపాటులో జరిగే ప్రమాదం జీవితకాలం ఆ కుటుంబ సభ్యులకు మనోవేదనను మిగులుస్తుందని, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉంటూ వాహనాలు నడపాలని సత్తుపల్లి మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సత్తుపల్లి మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య ఆద్వర్యంలో నిర్విఘ్నంగా విజయవంతంగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా మంగళవారం సత్తుపల్లిలోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి.యాకూబ్ అధ్యక్షతన రహదారి భద్రత- అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. 18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలను నడపడం వలన వారి ప్రాణానికి, తోటి రోడ్డు వినియోగదారుల ప్రాణాలకు ముప్పేనని తెలిపారు. ఒక వేళ వాహనాలను నడిపినట్లైతే మైనర్ల పైన అదేవిధంగా తల్లిదండ్రులపైనా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను, రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలను కోల్పోయిన లేదా అంగ వైకల్యం చెందిన వారి కుటుంబ సభ్యుల మనోవేదన అంతులేనిదని తెలియజేశారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టి వారి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని, అదేవిధంగా రోడ్డు మీద ప్రయాణించే తోటి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని సూచించారు. ద్విచక్ర వాహనాల మీద ప్రయాణించే వారు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు తప్పకుండా సీటు బెల్టును పెట్టుకొని విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం మత్తులో, నిద్ర మత్తులో, అలసటతో ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాల నడపకూడదన్నారు. ఆయా సందర్భాలలో మానసిక పరిస్థితిలో మార్పు వచ్చి,తను నడుపుతున్న వాహనంపై నియంత్రణ కోల్పోయి.. రోడ్డు ప్రమాదాలకు కారకుడై తనతో పాటు తోటి రోడ్డు వినియోగ దారుల విలువైన ప్రాణాలను బలిదీస్తున్నారని.. తద్వారా తమ కుటుంబంతో పాటు ఇతరుల కుటుంబ సభ్యులకు తీరని వ్యధని మిగిలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



మూల మలుపులు వద్ద వేగం తగ్గించి, హార్న్‌ను ఉపయోగించాలి, ఇరుకు వంతెన మీద ఓవర్ టేక్ చేయరాదు. ఓవర్ టేక్ చేయునప్పుడు, రోడ్డు ఒక వైపు నుండి మరొక వైపుకు దాటు నప్పుడు మిగిలిన వాహనాల వేగాలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండి ప్రమాదాలకు ఏమాత్రం ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అతివేగంతో వాహనాలు నడుపడం చాలా ప్రమాదం అన్నారు. ఒక వ్యక్తి ప్రమాదం చనిపోతే ఆ కుటుంబంతో పాటు దేశానికి మానవ వనరులు ఎంతో నష్టం జరుగుతుం దన్నారు. పాదచారులు,సైకిళ్ల తొక్కేవారు కూడా రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారని, బలవుతున్నారని అందువలన రోడ్డు మీద ప్రయాణించే టప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.యాకూబ్ మాట్లాడుతూ.. సమయం కంటే ప్రాణం చాలా విలువైనదని, అందు వలన విద్యార్థి దశలోనే రోడ్డు భద్రతా నియమాలు పట్ల అవగాహన చేసుకొని.. తూ.చ.తప్పకుండా పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తదనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులచే రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.యాకూబ్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ బాలోత్సవ్ బ్రోచర్ ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం

**కొత్తగూడెం, ఫిబ్రవరి06(కెరటం ప్రతినిధి)**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాఠవాలను సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి వారిని ప్రోత్సహించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి ఈ తెలంగాణ బాలోత్సవ్ లాంటి వేదికలు ఎంతో అవసరమని, వీటిని ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి నిర్వహిస్తున్న బహుముఖ ప్రజ్ఞాశాలి, కవి, సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఎంతో అభినందనీయుడని, ప్రతి ఒక్కరూ ఈ మహా యజ్ఞంలో భాగస్వాములు అయి చేయూతనిచ్చి. విజయవంతం చేయాలని తెలంగాణ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు.

ఈ నెల 26 27 28 తేదీలలో కొత్తగూడెంలోని సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించే తెలం గాణ బాలోత్సవ్-2024 బ్రోచర్‌ను మల్లు భట్టి విక్ర మార్క హైదరాబాదులోని తన నివాసమైన ప్రజా భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల మల్లు భట్టి విక్రమార్కకి తెలంగాణ బాలోత్సవ్



ఆవిర్భావ చరిత్రను ఇది వరకు 5 తెలంగాణ బాలోత్సవులను ఎంత ఘనంగా నిర్వహిం చినది వివరిస్తూ ఇది పూర్తిగా సేవా దృక్పథంతో కూడిన కార్యక్రమమని, దీనికి మీరు ముఖ్యఅతిథిగా తప్పకుండా హాజరై విద్యార్థులను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేయగా ఏమాత్రం అవకాశం ఉన్న తప్పకుండా బహుమతి ప్రధానోత్సవ చివరి రోజున తప్పకుండా హాజరవుతానని విద్యార్థులను ఆశీర్వదిస్తానని హామీ ఇచ్చారు. ఈ తెలంగాణ బాలోత్సవ్ బ్రోచర్ ఆవిష్కరణలో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్‌లతో పాటు సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్ అందెల ఆనందరావు, ఎస్‌జిఈయు రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం, ఆదర్శ ఫౌండేషన్ అధినేత కుసుమ భోగరాజు తదితరులు ఉన్నారు.




## రెసోనెన్స్ లో ఘనంగా 'రెసో దర్పణ్' వేడుకలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2024:**

రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వార్షిక వేడుకలను పటాన్‌చెరువులోని రెసోనెన్స్ గురుకుల క్యాంపస్‌లో 'రెసో దర్పణ్' థీమ్‌తో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ విచ్చేశారు. రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఐఐటీ-జేఈఈ, నీట్, జేఈఈ (మెయిన్స్ ం అడ్వాన్స్‌డ్), ఇంజినీరింగ్/మెడికల్/కామర్స్/లా ప్రవేశ పరీక్షల శిక్షణలో అగ్రగామిగా ఉంది. ఈ వేడుకలకు పటాన్‌చెరువు ఎంఈవో పీపీ రాథోడ్, భానూర్ పీఎస్ ఎస్ హెచ్ వో రవీందర్ రెడ్డి, ప్రత్యేక అతిథులుగా అభిజ్ఞ, మిస్ పర్ఫెక్ట్ మూవీ టీమ్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గత రెండేళ్లుగా రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అకడమిక్, హెూలిస్టిక్ ఎడ్యుకేషన్‌లో ఒక వెలుగు వెలిగిందన్నారు. తమ పిల్లల చదువులు మాకు అప్పగించి, మాతో భాగస్వాములైన తల్లిదం డ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులను కూడా ప్రశంసించారు. వీరిలో ప్రతి ఒక్కరూ మా అసాధారణ కథలో అంతర్భాగం అన్నారు. ఈ సంతోషకరమైన వేడుకను, రెసో దర్పణ్ స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళదామన్నారు. ఉజ్వల భవిష్యత్తును సృష్టిద్దామన్నారు. ఈ కార్యక్ర మంలో అభ్యాసకుల కుటుంబాలతో సహా 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.